R. REPUBLIC HINDUSTAN

RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS • OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN

సంపుటి : 1 సంచిక:237 | Simultaneously published from Adilabad, Asifabad & Hyderabad. | మంగళవారం 01-04- 2025 | పేజీలు: 4 | వెల: రూ.3.00



## పుతిన్ లగ్జరీ కారులో భారీ పేలుడు..

### హత్యాయత్నమా..!

మాస్కో : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు చెందిన అధికారిక కార్లలో అత్యంత లగ్జరీ కారు అయిన లిమోజిన్‌లో భారీ పేలు డు సంభవించింది. మాస్కో నడిబొడ్డున జరిగిన ఈ ఘటన రష్యా అధ్యక్షుడి భద్రతపై పలు అనుమానాలు రేకెత్తిస్తోంది. పుతిన్‌పై హత్యాయత్నం జరిగిందా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నా యి. ఈ ఘటనతో ప్రపంచ నేతలంతా ఉలిక్కిపడ్డారు.





## తెలంగాణలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు


హైదరాబాద్: రాష్ట్రంలో ఈదుల్ ఫితర్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకుంటున్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా జరుగుతున్నాయి. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్ధనల్లో పాల్గొన్నారు. పాతబస్తీలోని మిరాలం ఈద్గా కు పెద్ద ఎత్తున ముస్లింలు తరలివచ్చి సామూహిక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.



- హెచ్‌సీయూలో స్టూడెంట్స్ లాఠీచార్జ్ దారుణం
- పోలీసుల చర్యలతో భయానక వాతావరణం
- విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా
- బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆగ్రహం

## భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?

హైదరాబాద్, : భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించాల్సిన గత్యంతరం ఏంవచ్చిందని, హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ చేయడం దారుణమని బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములకు సంబంధించి మీడియాలో వచ్చిన దృశ్యాలు చూసి తెలంగాణ సమాజంలో బాధపడని వ్యక్తి లేడన్నారు. విద్యార్థులను మానవత్వం లేకుండా లాక్కెళ్లడం దారుణమన్నారు. హెచ్‌సీయూలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. అమ్మాయిలను ఈడ్చుకెళ్తున్న వీడియోలు చూస్తే బాధేస్తోందన్నారు. ఆ వీడియోలను చూసి ప్రతీఒక్కరూ చలించిపోయారన్నారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూములకు అమ్మకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని విమర్శించారు.



## హెచ్‌సీయూలో ఉద్రిక్తత..

### భారీగా మోహరించిన పోలీసులు

హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నది. వర్సిటీలో 400 ఎకరాల భూమిని ప్రభుత్వం విక్రయించవద్దని విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈనేపథ్యంలో కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పోలీసులు భారీగా మోహరించారు. మరోవైపు భూమిని చదును చేసేందుకు పెద్ద సంఖ్యలో జేసీబీలను వర్సిటీకి తరలించారు. ప్రొక్లైనర్‌తో చెట్లను తొలగిస్తున్నారు. కాగా, ఉగాది పండుగ పూట హెచ్‌సీయూ రణరంగంలా మారిన విషయం తెలిసిందే. వర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూముల్లో ఆదివారం వందలాదిగా మోహరించిన పోలీసులు విద్యార్థులపై లాఠీ దెబ్బలతో విరుచుకుపడి దాదాపు 200 మందిని అరెస్ట్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. పండుగ రోజు కావడంతో విద్యార్థులెవరూ బయటకు రారని, తమకు అడ్డుచెప్పేవారు ఎవరూ ఉండరని గుట్టు చప్పుడు కాకుండా టీజీఐఐసీ, రెవెన్యూ అధికారులు జేసీబీలతో పోలీసుల కాపలా నడుమ వర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూముల్లోకి వచ్చారు. దట్టమైన పొదలు, చెట్లను పెకిలించసాగారు.






## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గంగాజమున తెహజీబ్ కు తెలంగాణ నిలయమన్నారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీల అభివృద్ధికి విశేష కృషి చేశామని తెలిపారు. మత సామరస్యం, లౌకికవాద పాలనతోనే శాంతిభద్రతలు నెలకొంటాయని చెప్పారు. అభివృద్ధికి సామాజిక ప్రశాంతత కీలకమని వెల్లడించారు. బీఆర్ఎస్ విధానాలను కొనసాగిస్తే మరింత ప్రగతి సాధ్యమని తెలిపారు.



## మంత్రివర్గ విస్తరణ.. పలు శాఖాల్లో మార్పులు

2వ పేజీలో...

హైదరాబాద్, : తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవు తున్న నేపథ్యంలో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. అయితే మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ అంతు పట్టడం లేదంటున్నారు. మంత్రిత్వ శాఖల భర్తీకి ఏఐసీసీ పచ్చజెండా ఊపినట్లు ప్రచారమైతే జరుగుతోంది. అయితే విస్తరణ ఎప్పుడు జరిగినా తమ శాఖలను మార్చాలని సిట్టింగ్ మంత్రులు అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారన్న ప్రచారం ఆసక్తి కరంగా మారింది. మరోవైపు పనితీరు ఆధారంగా కొందరు మంత్రుల పోర్టుపోలియోలు మారుస్తారంటున్నారు.



2వ పేజీలో...

## మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

### కేంద్రం అనుమతి కోరేందుకు ప్రయత్నాలు

హైదరాబాద్, : మెట్రోకు ఈ మధ్యకాలంలో నష్టాలు వస్తుండటంతో హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ రేట్లు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు ఎల్అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) సంస్థ అధికారులు ప్రయత్నిస్తున్నారు. రోజుకు కోటిన్నర రూపాయల నష్టం వస్తోందని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు ఇప్పటికీ వడ్డీలు చెల్లించలేకపోతున్నామని ఎల్అండ్‌టీ సంస్థ చెబుతోంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం వేయొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సుముఖంగా లేదని తెలుస్తోంది. నగరంలో మొదటిదశ ప్రాజెక్టును ఎల్అండ్‌టీ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీపీపీ)లో 2012లో రూ.14,132 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి 2017 నవంబరులో పూర్తిచేశారు. మూడు కారిడార్ల పరిధిలో ప్రయాణించే వారి సంఖ్య రోజూ 5.10 లక్షలకు చేరింది. కరోనాకు ముందు రోజుకు రూ.80 లక్షలకు పైగా ఎల్ అండ్ టీ ఆదాయం సమకూర్చుకుంది.

# మంత్రివర్గ విస్తరణ.. పలు శాఖాల్లో మార్పులు



తెలంగాణ కేబినెట్‌లో భారీగా ప్రక్షాళనకు అడుగులు పడుతున్నాయంట.. 18 మంది సభ్యులు ఉండాల్సిన తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఆ ఆరు పదవుల కోసం చాలా మంది నేతలే రేసులో కనిపిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నాయి.గత కొంత కాలంగా కేబినెట్ విస్తరణ అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం పలు దఫాలుగా చర్చలు జరుపుతూనే ఉంది. కొత్తగా వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జీ మీనాక్షీ నటరాజన్ కూడా రాష్ట్రంలోని కీలక నేతలతో వ్యక్తిగతంగా భేటీ అవుతూ.. పరిస్థితులపై ఆరా తీస్తున్నారంట. దీంతో.. మంత్రివర్గ విస్తరణ విషయంలో అధిష్ఠానం ఓ నిర్ణయానికి వచ్చిందని చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న కేబినెట్ బెర్తులు ఎవరెవరికి కేటాయించాలన్న దానిపై హైకమాండ్ ఓ నిర్ణయానికి వచ్చిందంటున్నారు.ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేయడంతో పాటు ఇప్పుడున్న మంత్రుల శాఖలను కూడా మార్చే దిశగా కసరత్తు జరుగుతున్నట్లు చెప్తున్నారు. పనితీరు ఆధారంగా కాంగ్రెస్ హైకమాండ్ మంత్రుల శాఖల మార్పులు చేర్పులు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తనకు ఇచ్చిన శాఖలపై సీనియర్ నాయకుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం చాలాకాలంగా కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తోంది. ఉత్తమ్ దగ్గరున్న పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖలు వేరొకరికి ఇచ్చి.. వేరే కీలక శాఖలను ఆయనకు ఇచ్చే దిశగా చర్చలు జరుగుతున్నాయంట.అటు మరో సీనియర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తన శాఖ పట్ల అసంతృప్తిగా ఉన్నారంట. కోమటిరెడ్డి తన సీనియార్టీతో పనులు పరుగులు పెట్టించాలని చూస్తున్నా ఆయన నిర్వహిస్తున్న ఆర్ అండ్ బి శాఖలో అధికారులు సహకరించడం లేదన్న అభిప్రాయంలో ఉన్నారంట. అందుకే ఆయన కూడా తన శాఖను మార్చమని కోరుతున్నారన్న టాక్ వినిపిస్తుంది.మరోవైపు తెలంగాణలో ఎక్సైజ్ శాఖ పనితీరుపైనా ప్రభుత్వ, పార్టీ పెద్దలు అసంతృప్తితో ఉన్నారంటున్నారు.. ఆ శాఖను చూస్తున్న జూపల్లి కృష్ణారావు దగ్గరున్న ఎక్సైజ్ శాఖను మరొకరికి ఇచ్చే ఛాన్స్ ఉందంటున్నారు. అలాగే ఇప్పుడు మంత్రుల దగ్గర అదనంగా ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నారంట. ప్రస్తుతానికి కేబినెట్‌లోకి నలుగురినే తీసుకోవచ్చంటున్నాయి ఏఐసీసీ వర్గాలు.ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి దగ్గరున్న హోంమంత్రి పదవి సుదర్శన్‌రెడ్డికి దక్కొచ్చంటూ ఢిల్లీ నుంచి లీక్‌లు వస్తున్నాయి. పార్టీలో సీనియర్ కావడం, వివాదరహితుడిగాఉన్న పేరు, గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండడంతో హైకమాండ్ ఆయన వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. మరి మంత్రి వర్గ విస్తరణపై ఎప్పుడు క్లారిటీ వస్తుందో..? శాఖల మార్పులు చేర్పులు ఎలా జరుగుతాయో కాని.. ఈ విస్తరణ తర్వాత కూడా రెండు కేబినెట్ పోస్టులను ఖాళీగా ఉంచే ఛాన్స్ ఉందంటున్నారు.

# భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?

మొదటిపేజీ తరువాయి...

ఈనెల గడవాలంటే హెచ్‌సీయూ భూములను అమ్మాలనే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాబోయే తరాలకు గజం జాగ కూడా ఉంచే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని భూములను అమ్మేస్తారని వ్యాఖ్యలు చేశారు. భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించడం ఏంటి.. కేఏపాల్‌కు రాష్ట్రం ఇచ్చినా భూములమ్మి పాలిస్తారని అన్నారు. భూములమ్మి రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో వారిని చితకబాదారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ అరాచకం అధికమన్నారు. వెంటనే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌సీయూ భూములను అమ్ముతుంటే విద్యా కమిషన్ చైర్మన్‌లు, మెంబర్‌లు ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వీరంతా కూడా హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నట్లే అని అన్నారు. భూములను ఎలా అమ్ముకుంటారని ప్రశ్నిస్తే ఇంతకు తెగిస్తారా అంటూ మండిపడ్డారు. దొంగల్లా రాత్రి పూట జేసీబీలతో చదును చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారంతో హెచ్‌సీయూకు వెళ్తున్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను అమ్మొద్దంటే విద్యార్థులను అడ్డుకుని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విద్యార్థుల ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్య లతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

# హెచ్‌సీయూలో ఉద్రిక్తత..

గమనించిన కొందరు విద్యార్థులు అక్కడికి చేరుకునేసరికి పోలీసులు చుట్టుముట్టారు.దొరికినోళ్లను దొరికినట్టే బంధించి వ్యాన్లలోకి ఎక్కించే ప్రయత్నం చేశారు. ప్రతిఘటించినవారిని లాఠీలతో ఇష్టం వచ్చినట్టు కొట్టారు. పర్యావరణాన్ని దెబ్బతీస్తూ.. జీవవైవిధ్యానికి నష్టం కలిగించే ప్రయత్నాలు చేయవద్దని నినదిస్తూ అక్కడికి చేరకున్న విద్యార్థులపై పోలీసులు రెచ్చిపోయారు. కాళు,, చేతులు పట్టుకొని నేలపై ఈడ్చుకెళ్లి వ్యాన్లలోకి ఎక్కించారు. అరెస్టులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిని వర్సిటీలో పరిగెత్తిస్తూ మరీ లాఠీలతో చితకబాదారు. 200 మందికి పైగా విద్యార్థులను రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి, కొల్లూరు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఠాణాలకు తరలించే క్రమంలో ఎక్కడికి తీసుకెళ్తున్నారో చెప్పాలని అడిగినందుకు హెల్మెట్లు, ప్రొటెక్షన్ షీల్డ్‌తో విచక్షణా రహితంగా కొట్టారు. కొందరు పోలీసులు తమను బూతులు తిట్టారని విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు. బట్టలు చిరిగినా వదలకుండా: పోలీసుల అరాచకాన్ని ప్రశ్నించిన ఆడపిల్లలను మహిళా పోలీసులు జుట్టుపట్టుకుని నేలపై ఈడ్చుకుంటూ వ్యాను ఎక్కించారు. ఈక్రమంలో పదుల సంఖ్యలో విద్యార్థినులు గాయాలపాలయ్యారు. బట్టలు చిరిగిపోయినా పట్టించుకోకుండా విద్యార్థులను గుంజుకెళ్లారు. ఇతర రాష్ట్రాల వాళ్లు కావడంతో తెలుగు రాదని.. బూతులు తిడుతూ లాక్కెళ్లారు. గాయాలతో రక్తం కారుతున్నా పట్టించుకోకుండా వ్యాన్ ఎక్కించి ఠాణాలకు తరలించారు. అడ్డుకోబోయిన యువకులను కాళ్లు, చేతులు పట్టుకుని వ్యాన్‌లో పడేశారు. పక్క కు నిలబడ్డ కొందరు విద్యార్థులను అకారణంగా లాక్కెళ్లి వ్యాన్ ఎక్కించారు. పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ తోటి విద్యార్థులు వర్సిటీ మెయిన్ గేట్ ఎదుట బైఠాయించారు. బయటకు రాకుండా నిర్బంధించడంతో అక్కడే కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. 400 ఎకరాల భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, అరెస్ట్ చేసిన విద్యార్థులను వదిలిపెట్టేదాకా అక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు.

# మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

మొదటిపేజీ తరువాయి...

అయితే, 2020లో కరోనా లాక్‌డౌన్‌తో మెట్రో కుదేలైంది. 2022 నుంచి క్రమంగా కోలుకున్నా నష్టాల ఊబి నుంచి బయటపడలేదని చెబుతోంది. మెట్రో నిర్వహణలో రోజుకు సుమారు రూ.కోటిన్నర వరకు నష్టం వస్తున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు తరచూ చెబుతున్నారు. ఆశించినవిధంగా ప్రయాణికుల సంఖ్య రోజుకు 6 లక్షలకు పెరగకపోవడం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో నష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. టికెట్ రేట్ల సవరణ విషయంపై హెచ్ఎంఆర్ సంస్థ, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబరులో కమిటీని నియమించింది. ఆ కమిటీ ప్రజాభిప్రాయాన్ని సేకరించి నివేదిక సమర్పించింది. అదే సమయంలో 2023 జనవరి నుంచి రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం రావడంతో టికెట్ చార్జీల విషయం మరుగునపడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు హెచ్ఎంఆర్, ఎల్అండ్‌టీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మెట్రోకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా తగ్గిందని, కనీసం టికెట్ చార్జీలు పెంచుకునే అవకాశం కల్పిస్తే కొంతైనా నష్టాలను పూడ్చుకుంటామని ఎల్అండ్‌టీ కోరుతోంది. అయితే మెట్రో రెండో దశ నిర్మాణంపై దృష్టి సారించిన సర్కారు ఇప్పుడు కేంద్రానికి ఈ విషయం తెలియ జేస్తే... అసలు లక్ష్యం దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాకుండా కాలుష్యరహితంగా నడిచే మెట్రో రైళ్లలో టికెట్ ధరలు అందుబాటులో ఉండాలని, పెంచితే ప్రయాణికుల సంఖ్య పడిపోతుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది.

# పుతిన్ లగ్జరీ కారులో భారీ పేలుడు..

మొదటిపేజీ తరువాయి...

రష్యా మీడియా వెల్లడించిన కథనాల ప్రకారం.. పుతిన్‌కు చెందిన అత్యంత ఖరీదైన కారు లిమోజిన్.. లుబియాంకాలోని ఎఫ్ఎస్‌బీ ప్రధాన కార్యాలయం సమీపంలో కాలిపోతూ కనిపించింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. కారు ఇంజిన్ నుంచి మంటలు ప్రారంభమై వాహనంలోకి వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు అక్కడికి సమీపంలోని రెస్టారెంట్‌లోని సిబ్బంది కారుకు అంటుకున్న మంటలను ఆర్పేందుకు ముందుకు వచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజీలో వాహనం నుంచి దట్టమైన నల్లటి పొగ రావడం, కారు వెనుక భాగం దెబ్బతినడాన్ని చూడవచ్చు. ఈ పేలుడుకుగల కారణం ఇంకా తెలియరాలేదని, ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని రష్యన్ మీడి యా పేర్కొంది. ఈ కారును ప్రెసిడెన్షియల్ ఎస్టేట్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షిస్తుంటుందని తెలిపింది. పేలుడుపై దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొంది. ఇదిలావుంటే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోగ్యం క్షీణిస్తోందని, ఆయన త్వరలో చనిపోతారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఇటీవల వ్యాఖ్యానించారు. గత బుధవారం జరిగిన ఒక ఇంటర్వ్యూలో జెలెన్స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు పుతిన్ కారు తగలబడిన ఘటన నేపథ్యంలో రష్యా అధ్యక్షుడి మరణాన్ని జెలెన్స్కీ ముందే ఊహించారంటూ కథనాలు వెలువడుతున్నాయి.

# తెలంగాణలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



మొదటిపేజీ తరువాయి...

పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. చార్మినార్ వద్ద200 మంది లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. చార్మినార్ పరిసరాలో ట్రాఫిక్ ఆంక్షలు, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. సామూహిక ప్రార్థనలు..: అటు మిరాలం ఈద్గాలో సామూహిక ప్రార్థనలు మొదలయ్యాయి. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం హైదరాబాద్ సీపీ మిరాలం ఈద్గా కు చేరుకుని.. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. బాంబ్ అండ్ డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ ఈద్గా వద్ద పెద్ద సంఖ్యలో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు.
కాగా ఎక్కడ చూసిన సందడి వాతావరణం కనిపించింది. నూతన వస్త్రాలను ధరించి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్ ఉల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనలను ముస్లింలు అందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనం గా జరుపుకున్నారు. రంజాన్ మాసం అంతా కఠిన నియమాలతో ఉపవాస దీక్ష పాటించిన ముస్లిం సోదరులు బుధవారం నెలవంక కనిపించడంతో గురువారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పలు మసీదులలో ఉదయం 8 గంటల నుంచి సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రవచనాలు ఖురాన్ పఠనం చేశారు. రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ అంటూ కుటుంబ సభ్యులకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కుటుంబ సభ్యులు చేసిన ప్రత్యేక వంటకాలు పాయసం షీర్ కుర్మా విందు ఏర్పాటు చేశారు. రంజాన్ రోజు ప్రత్యేకంగా పేద ప్రజలకు దానధర్మాలు చేస్తే సకల శుభాలు కలుగుతాయని భావించి కొందరు ముస్లింలు పేదవారికి బట్టలు, బియ్యం దానం చేశారు. జాకర్త పేరిట ప్రతి సంవత్సరం పేదవాళ్లకు బట్టలు నిత్యావసర సరుకులు దానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. నెల రోజుల పాటు ప్రతి రోజు దానధర్మాలు చేయడం వల్ల తెలియక చేసిన పాపాలు తొలగిపోతాయని సంపూర్ణ దైవదర్శనం సిద్ధిస్తుందని ముస్లిం సోదరులు విశ్వసిస్తారు. ఉపవాస దీక్షను విరమించి, ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ముస్లిం సోదరులు ఆకాంక్షిం చారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఎన్నడూ లేని విధంగా ఈసారి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా లో సామూహిక ప్రార్థనలతో సందడిగా మారింది. రంజాన్ మాసం భక్తిశ్రద్ధలతో ముగిసింది. ప్రార్థన మందిరాలు కళకళలాడాయి. ఈద్గాలు మసీదులు భక్తుల తాకిడి తో ఉదయం నుండి సందడిగా మారాయి . ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి, సుగంధం పన్నీరు పూసుకొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. షీర్ కుర్మా తదితర వంటకాలు ఆరగిస్తూ, కుటుంబ సభ్యుల మధ్య రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. వీధుల వెంట అలాయ్ బలాయ్ తీసుకోవడం తో రంజాన్ పండుగ సందడిగా మారింది.

# ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ

## పెట్టుబడులతో మారనున్న రూపురేఖలు
## ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన లోకేశ్



విశాఖపట్టణం,మార్చి31 :విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్ గా మార్చుతామని, విశాఖ రీజియన్ పెట్టుబడులకు కేంద్రంగా మారుతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు.. ఆర్థికవృద్ధిలో విశాఖను దేశంలోనే ఐదవ స్థానంలో నిలపాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. విశాఖను ఒక బ్రాండ్ గా మార్చుతాం.. విశాఖలో 2029లోపు 5 లక్షల ఐటీ– ఉద్యోగాలను కల్పిస్తామని స్పష్టం చేశారు.. అనకాపల్లి జిల్లా పర్యటన కోసం.. విశాఖకు వచ్చిన ఆయన.. పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయంగా విశాఖ ఎప్పుడూ మమ్మల్ని ఆదరిస్తూనే వుంది... 2019లో రాష్ట్రం అంతా ఒక విధమైన ఫలితం వస్తే.. ఇక్కడ టీడీపీ గెలిచింది.. 2024 ఎన్నికల మెజారిటీలో నాదే రికార్డు అనుకున్నా.. గాజువాక, భీమిలిలో నాకంటే ఎక్కువ మెజారిటీలు రావడం ఇక్కడ ప్రజల ఆదరణకు నిదర్శనంగా అభివర్ణించారు.. విశాఖలో అర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రారంభం కానుంది.. హైడ్రో పవర్ గేమ్ చేంజర్ కానుంది అన్నారు మంత్రి లోకేష్.. గతంలో వెళ్ళిపోయిన లులూ గ్రూప్ మళ్ళీ ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి సిద్ధం అవుతోందని వెల్లడించారు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో విశాఖ రూపు రేఖలు మారిపోనున్నాయి.. అంతర్జాతీయ సదుపాయాలతో మరిన్ని స్టేడియాలను నిర్మాణం చేస్తాం అన్నారు.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలతో విశాఖ కూడా అంతర్జాతీయ నగరంగా మారుతుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు..లోకేశ్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్ మెంట్ (డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటు–ంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్‌తో జరిగిన అగ్రిమెంట్ అమలు చేయకపోవడంతో తమ కుటు–ంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్‌ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.నగరంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు బయలుదేరి బీచ్‌రోడ్డులోని హోటల్ నోవాటెల్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

# ఆదే మూర్ఖత్వం ప్రదర్శించిన రేవంత్ రెడ్డి

## మాజీ మంత్రి, గుంటకండ్ల జగదీష్ రెడ్డి




సూర్యాపేట: హుజుర్నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు.జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ భాషలో ఎలాంటి మార్పు రాలేదు. సీఎం అనే సోయిలేకుండా దిగజారుడు వ్యాఖ్యలు. ఆయన భాష తీరే ఆయనను బొందపెడుతుంది. ఆదే భాష అవే పదాలు.. ముఖ్యమంత్రి స్థాయి వచ్చిన మూర్ఖత్వం మారడం లేదని అన్నారు. పచ్చి అబద్ధాలు.. అవే అర్థం లేని ఆరోపణలు. 15 నెలలు గడిచినా కేసీఆర్ మాట లేకుండా సభ సాగట్లేదు. సోనియా 6 గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోయారు తప్ప రేవంత్ రెడ్డి మూర్ఖత్వపు మాటలకు కాదు . కాళేశ్వరాన్ని కెసిఆర్ కు అప్పగిస్తే మూడు రోజుల్లో నీళ్లు ఇచ్చి చూపిస్తామని చెప్పిన ఎలాంటి స్పందన లేదు. మళ్లీ రైతులకు కష్టాలు మొదలయ్యాయి. పంట పొలాల వద్ద కన్నీరు పెడుతున్నరు. కడుపుమండిన రైతులు, మహిళలు ప్రభుత్వానికి, రేవంత్ కు శాపనార్థాలు పెడుతుండ్రు. ప్రభుత్వం ఇస్తామన్న రుణమాఫీ లేదు.. రైతుబంధు లేదు.. బీమా లేదు.. ప్రతిదీ మభ్యపెట్టి మోసం చేశారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందని అసలు ధాన్యమే కొనడం లేదు. ఉన్న ధాన్యం ఎంత అంటే ఎక్కడ సమాధానం లేదు.. ప్రతిపక్ష నాయకుల ఫోన్లను అధికారులు ఎత్తడమే లేదు. వాన కాలంలో ఏ పంట ఎంత కొన్నారు.. దొడ్డు రకానికి బోనస్ ఇస్తామని మాటమార్చి సన్నధాన్యానికి బోనస్ అన్నారు. ఎంత ధాన్యం కొన్నారు ఎంత బోనస్ ఇచ్చారు అంటే సమాధానం లేదు. నిన్న హుజూర్నగర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే మూర్ఖత్వాన్ని అజ్ఞానాన్ని ప్రదర్శించిండు. మళ్ళీ కెసిఆర్ ను తిట్టడం తప్ప వేరే పని లేదు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విషం కక్కి ప్రజాక్షేత్రంలో బతకడం సాధ్యం కాదు. ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటారని తెలిసికూడా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు భయపడకుండా ఎండగడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉరివేస్తా అంటే ప్రజలే నీకు ఉరివేసే రోజులు దగ్గరపడ్డాయి. నీ గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు... కేసీఆర్ గురించి మాట్లాడనిదే నీకు పూట గడవదని అన్నారు.పక్క దేశాలు చూడు... ప్రజలు తిరుగబడితే ఎలా కూలిపోయాయో తెలుస్తుంది. పద్ధతి భాష మార్చుకోవాలి.. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి. గత ఏడాది కొన్న సన్న వడ్లు ఎన్ని.. ఇచ్చిన బోనస్ ఎంతో సమాధానం చెప్పాలి. రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు చేయలేదు. అసలు కొనుగోలు చేస్తారా లేదా తెలియదు. నీళ్లు ఇవ్వమంటే రైతుల పొలాలు వేసుకోరు.. నేడు నీళ్ళు ఇస్తామని ఇవ్వకపోవడంతో వేలాది ఎకరాలు నష్టపోయారు. ఒక తడికి ఇస్తే వేలాది ఎకరాలు పెట్టుబడి అయినా వస్తుంది.. చివరి భూముల వరకు నీళ్లు ఇవ్వాలి. ధాన్యం కొనుగోళ్లపై వెంటనే ఒక ప్రకటన చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడిగడ్డ నుంచి 9000 క్యూసెక్కుల నీరును పారించామని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ బాగానే ఉందని అధికారులు చెబుతున్నారు.. అయినా నడిపించే సోయి ప్రభుత్వానికి లేదు..ఎన్డీఎస్పీ ఒక సాకుతో కాళేశ్వరం నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు. చంద్రబాబు నిబంధనలు తుంగలో తొక్కి నీళు తీసుకుపోతుంటే ఇక్కడి ప్రభుత్వానికి సోయిలేదు. రైతులు మేలుకోవాలి.. కాళేశ్వరం కొనసాగింపుకు మరో ఉద్యమం చేయాలని అన్నారు.


# నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతగా రాజీవ్ యువ వికాసం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**రిపబ్లిక్ హిందుస్థాన్,మంచిర్యాల్ ప్రతినిధి31:** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి వివిధ రంగాలలో వారు రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. వీలైనంత ఎక్కువ మంది అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్.సి., ఎస్.టి.బి.సి., మైనారిటీ, ఇతర



వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకం ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందని అన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. 50 వేల రూపాయల లోపు రుణం 100 శాతం మాఫీ, 1 లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం రాయితీ, 1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు 70 శాతం రాయితీ లభిస్తుందని, రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయల లోపు ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ / మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



అర్హత గల నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. దినపత్రికలు, ప్రసార సాధనాల ద్వారా గ్రామీణ ప్రాంతాల వరకు ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, జిల్లాలో అర్హత గల వారికి దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధ్రువపత్రాల జారీలో సంబంధిత తహసిల్దార్ల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధి శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు



**రిపబ్లిక్ హిందుస్థాన్,,నార్నూర్ 31:** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. సోమవారం నార్నూర్ మండలం జామ్డ ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న హరిచందర్ రాథోడ్ పదవీ విరమణ సన్మాన సభకు సుగుణక్క హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా 37 సంవత్సరాలు గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన హరిచందర్ రాథోడ్ ని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంతకముందు హరిచందర్ రాథోడ్ దంపతులను సుగుణక్క సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఊధ్యాయులు, కనక వెంకటేష్, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు,జై భీమ్, జై సంవిధాన్, నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

## ఏప్రిల్ 3 నుండిగ్రామపంచాయతీ పాదయాత్ర

## డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు



**రిపబ్లిక్ హిందుస్థాన్,,తిర్యాణి 31:** జై బాబు జై భీమ్ జై సమిధన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల అధ్యక్షులు చిత్తారిసాగర్ నివాసంలో ఏర్పాటు చేసిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా, వారితోపాటు మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో ప్రజాస్వామ్యం కూని చేయబడి రాచాకుల పాలన సాగుతుందని ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలంటే క్షేత్రస్థాయిలో ఆనాడు స్వతంత్ర ఉద్యమంలో ఎలా అయితే కంకణ బద్ధులై దేశాన్ని సాధించుకున్నారో అదేవిధంగా దేశ నిర్మాణంలో ప్రజాస్వామ్య బద్దంగా ప్రభుత్వం ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజలను చైతన్య పరుస్తూ కాంగ్రెస్ పార్టీ గత స్వాతంత్ర ఉద్యమం లాగా ఈనాడు గ్రామ గ్రామాన గాంధీ సిద్ధాంతాన్ని అనుసరించుకుంటూ ఈ దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని ప్రపంచంలోనే అతి శక్తివంతమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని దేశ నిర్మాణంలో ప్రాణాలు కోల్పోయిన ఎందరో మహానుభావుల ఆశయాలకు అనుగుణంగా ఈనాడు మనం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బిజెపి అరాచక పాలన నుంచి సుస్థిరమైన పాలన తీసుకురావడానికి మన వంతుగా మనం గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో బలోపేతం చేసే విధంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, అనే నినాదంతో ముందుకు వెళుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉండి మనం ప్రజలకు ఏవైతే సంక్షేమ పథకాలు అందిస్తున్నామె క్షేత్రస్థాయిలో ప్రచారం చేసుకుంటూ రేపు జరగబోయే పరిణామాలను వివరిస్తూ ప్రచారం చేయాలని అన్నారు. తిర్యాణి మండలంలో ఏప్రిల్ 3 నుండి గ్రామపంచాయతీ పాదయాత్ర కార్యక్రమం ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పడిగేల అమర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మెడిశెట్టి శంకర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ భక్కన పల్లి సాయికిరణ్, మాజీ సర్పంచ్ కుర్సెంగా బాధిరావు, కుర్సెంగా దేవు, పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, బల్లం శంకర్, సిడం జగన్నాథ్, బుద్దె విజయ్,చిన్నయ్య, చకటి జగన్, వల్క రాంచంద్రం, వెడ్మ శంకర్, తీగల నర్సయ్య గౌడ్, సింగరపు బాపు, మాడవి వెంకట్రావు, గుండం కిష్టయ్య, పులి కొమురయ్య, బడ్డు అశోక్, పెరుమాండ్ల లచ్చన్న గౌడ్, దూరిశెట్టి సతీష్, మైకల్, సిడం మోతిరాం, పెంద్రం మారుతీ, సైదాం లచ్చన్న, నగేష్, నాగేశ్వర్, గంధం ఎల్లయ్య, బల్లం సురేష్, రంజిత్, టెకం సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా

## సోదర భావంతో పండుగలను జరుపుకోవాలి

## ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్

**రిపబ్లిక్ హిందుస్థాన్,,ఖానాపూర్ 31:** వేసవిలో నెలకొన్న తాగునీటి సమస్యల కోసం శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూం కాలనీలో సోమవారం ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ పర్యటించారు. డబుల్ రూమ్ కాలనీ ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు. మహిళా సహాయక సంఘాలుగా ఏర్పడితే ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను అందజేస్తామని పేర్కొన్నారు. స్వయంగా కాలనీవాసులకు నీటిని వినియోగించుకోవడంతో పాటు ఉపాధి దొరుకుతుందన్నారు. ఫోన్ సిగ్నల్ సరిగా రావడం లేదని, రేషన్ సరుకుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు కాలని వాసులు ఎమ్మెల్యేకు వివరించగా త్వరలోనే కాలనీలో తాత్కాలికంగా అంగన్వాడి కేంద్రం, రేషన్ సరుకులు
కాలనీలో అందేటట్లు చర్యలు తీసుకుంటామని, సిగ్నల్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.





### సోదర భావంతో పండుగలు జరుపుకోవాలి..

కుల, మత భేదం లేకుండా, సోదర భావంతో పండుగలను జరుపుకోవాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఖానాపూర్ పట్టణంలోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్ పర్వదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగణం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు జరిగే ఉపవాసాలను నియమ నిష్టలతో తరతరాలుగా ఆచరిస్తూ వస్తున్న రంజాన్ చివరి మాసమని ఆయన అన్నారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా కలిసికట్టుగా అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పేర్కొన్నారు. సోదర భావంతో కలిసి మెలిసి మెలగాలని నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే కోరారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ మజీద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జహీర్, ముస్లిం సోదరులు జహీర్ మహమ్మద్, అబ్దుల్ సత్తార్, ఎండి మజీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3న జంబుగా ఐటీడీఏ నర్సరీ పండ్ల తోటల వేలం

**రిపబ్లిక్ హిందుస్థాన్,ఉట్నూర్31:** ఐటిడిఏ ఉట్నూర్ పరిధిలోని కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం లోని జంబుగా ఉద్యాన నర్సరీ మామిడి పండ్ల తోటల వేలం ఏప్రిల్ 3న ఉన్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.జంబుగా తోటలో బంగినపల్లి, దశేరి తోతాపురి, రసాలు , హిమాయత్ మరియు లాంగ్ర వంటి మామిడి హైబ్రిడ్ రకాలు ఉన్నాయని తెలిపారు.అయితే ఈ సంవత్సరం వేలంపాట లో మూడు సంవత్సరాలకు కలిపి అంటే 2025, 2026 మరియు 2027 పంట కాలానికి కలిపి ఈ పండ్ల తోటల వేలం జరుగుతున్నట్లు తెలిపారు.ఎవరికైతే తోట దక్కుతుందో ఈ మూడు సంవత్సరాల పాటు వారే పూర్తి స్థాయి లో ఎరువులు వేయటం, సస్యరక్షణ చర్యలు చేపట్టటం వంటి యాజమాన్య పద్ధతులు చేపట్టాలి అని స్పష్టం చేశారు.ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు రూ. 10,000/- (పదివేల రూపాయలు) ధారావత్తు సొమ్ముతో ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 11.00 గంటలకు జంబుగా ఉద్యాన నర్సరీ లో జరిగే బహిరంగ వేలం లో పాల్గొనాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు.వేలం లో తోటను దక్కించుకున్నవారు. సగం



సొమ్మును వెంటనే చెల్లించాలి అని, మిగతా సొమ్మును వారం రోజుల్లో చెల్లించాలని సూచించారు. మొత్తం సొమ్ము చెల్లించిన తర్వాత నే కాయలు కోయటానికి అనుమతి ఉంటుంది అని స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకు ఐటిడిఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి లేదా సంబంధిత నర్సరీ సాంకేతిక అధికారులను ఫోన్ నంబర్లలో (8897478825, 9441020755) సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రూప్స్ క్వాలిఫై కాలేదని యువతి ఆత్మహత్య

**రిపబ్లిక్ హిందుస్థాన్,,జగిత్యాల ప్రతినిధి 31:** జీవితం పై విరక్తి చెందిన యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన కథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున జరిగింది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఆకుల శృతి (27) పీజీ వరకు చదువుకొని గ్రూప్స్ పరీక్షల నిమిత్తం ప్రిపేర్ అవుతూ గత కొన్ని నెలల క్రితం ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ పరీక్షలకు హాజరయ్యింది. అయితే ఆ పరీక్షలో ఆమె విజయం సాధించలేకపోయింది. దాంతో తన చదువు కోసం కుటుంబ సభ్యులు పెట్టిన డబ్బులు వృధా అయ్యాయని మదన పడింది. అలాగే తన తండ్రి ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో ఆమె మరింత కృంగిపోయింది. అలాగే తన ఆరోగ్య రీత్యా కూడా ఖర్చులు అధికంగా కావడం, మెరుగైన చికిత్స కోసం ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల జీవితం పై విరక్తి చెందిన మృతురాలు ఎవరు లేని సమయంలో తన ఇంటిలోని దూలానికి చున్నీతో ఉరి వేసుకుంది. తల్లి ఆకుల రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. నవీన్ కుమార్ తెలిపారు.



# కలెక్టర్ ఆదేశాలతోభీమిని కస్తూర్బా పాఠశాలలో విచారణ



**రిపబ్లిక్ హిందుస్థాన్,భీమిని 31:** భీమిని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం మంచిర్యాల జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ విచారణ చేపట్టారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులను చితకబాదిన విషయం పై విచారణ కొనసాగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేదీ 28న పాఠశాల ఇన్చార్జి ఎస్ ఓ పాఠశాలకు సెలవులో ఉన్నట్లు నిర్ధారణలో తేలినట్లు తెలిపారు. ఆరోజు పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయురాలు సుజాత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థినిల పై చెయ్యి చేసుకున్నట్లు తెలిసిందన్నారు. విద్యార్థులను పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కొట్టిన విషయం వాస్తవమేనన్నారు. విచారణ చేపట్టిన నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికంగా ఉంటేనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు

## మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



**రిపబ్లిక్ హిందుస్థాన్,నిర్మల్ 31:** ఆధ్యాత్మికంగా ఉంటేనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్ పట్టణంలో మాజీ కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్లా గృహంలో ఏర్పాటు చేసినరంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం మహోన్నతమైనదని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు తమ నిత్య ప్రార్థనలలో మత సమైక్యతతో పాటు దేశ సమగ్ర అభివృద్ధి కై భగవంతున్ని కోరుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, నాయకులు పాకాల రాంచెందర్, శ్రీకాంత్ యాదవ్, వినయ్, గజేందర్ అనుముల భాస్కర్, రవి, రాఘవేందర్ ముడుసు సత్యనారాయణ, నవీన్, నరేందర్, నీగులపు సంజీవ్ ఉన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, పాదయాత్రను విజయవంతం చేయాలి

## పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్




పెగడపల్లి (ధర్మపురి):మార్చి 31 : ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలో ఏప్రిల్ 3న ప్రారంభించే పాదయాత్రను విజయవంతం చేయడానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ పిలుపునిచ్చారు. పెగడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఏప్రిల్ 3 నుండి ఏప్రిల్ 10 వరకు నిర్వహించే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర గురించి పెగడపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ క్విట్ ఇండియా నినాదంతో ఉప్పు సత్యాగ్రహం చేసి తెల్ల దొరల నుండి భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ బాపూజీ గురించి, భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల భారతీయులందరికీ సమన్యాయం చేసిన బాబా సాహెబ్ భీమ్రావు అంబేద్కర్ గురించి వివరించుతూ ప్రపంచంలోనే భారత దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచే విధంగా కృషి చేసిన జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి వివరించారు. భారతదేశం లోనే సెక్యులర్ నినాదంతో ముందుకు వచ్చి భారతీయులంతా సమానంగా హక్కులు పొందే విధంగా నడిపించిన, నడిపిస్తున్న స్వాతంత్ర సమరయోధులు కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి గ్రామ గ్రామాన చాటి చెప్పే విధంగా పాదయాత్ర ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్, పెగడపల్లి టౌన్ అధ్యక్షులు చాట్ల ప్రశాంత్, మండల నాయకులు ఇస్లావత్ రవి నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర అంజి నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి, నాయకులు దీకొండ మహేందర్, తడగొండ లక్ష్మణ్ శ్రీరామ్ అంజయ్య, మాజీ అధ్యక్షులు ఆకుల విష్ణు, నాయకులు లింగంపల్లి మహేష్, నీరటి రాజ్ కుమార్, నీరటి రాజేందర్, పుల్కం జలపతి, బొడ్డు రమేష్, మల్యాల ఎల్లయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లో ఘనంగా
## ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలు



తాండూర్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తాండూర్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులు పండుగ వేడుకలను జరుపుకున్నారు. తాండూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసాలియూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి జుబైర్ పవిత్ర రంజాన్ ఈద్ సందర్భంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన సిఐ కుమారస్వామి, ఎస్సై కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సాలిగామా బానయ్య,మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్, చిన్నయ్య, మాజీ ఎంపీపీ మాస వెంకటస్వామి, మాజీ ఎంపీపీ సిరంగ్ శంకర్ మాజీ యూత్ ప్రెసిడెంట్ పుట్ట శీను,నరేష్ తదితరు అభినందనలు తెలియజేశారు ఈద్గా వద్ద ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని సోదరులందరూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# కేసీఆర్ పదేళ్ల పాలనలో హిందూ, ముస్లింల అభ్యున్నతి కోసం పాటుపడ్డారు : హరీష్ రావు



సిద్దిపేట ప్రతినిధి : బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ హిందువుల, ముస్లిం అభ్యున్నతి కోసం పాటుపడ్డారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సూఫీ మసీదు ఆవరణలోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ వేడుకల్లో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ముస్లిం సోదరులతో అలై బలై తీసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ... ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాలు అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మతాలకు అతీతంగా ఉగాది, రంజాన్ పండుగలను హిందూ ముస్లింలు సోదరభావంతో జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. కొన్ని శక్తులు రెచ్చగొట్టే టువంటి ప్రయత్నం చేస్తున్నప్పటికీ శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకొని మతసామరస్యం చాటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, బీఆర్ ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధి' బకాయి



న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ ఆర్ఇజి) కింద ఈ ఏడాది మార్చి 21 నాటికి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు రావలసిన బకాయి అక్షరాల రూ. 26 వేలకోట్లు. అందులో ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన బకాయి రూ. 2,030 కోట్లు కాగా, కేరళకు రావాల్సినది రూ. 1,055.81 కోట్లు. రాజ్యసభలో సిపిఎం ఎంపి వి.సదాశివన్‌కు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఇచ్చిన సమాధానంలో ఈ విషయం వెల్లడైంది. ఈ మొత్తంలో కార్మికుల వేతనాల కింద రూ. 1,5277.0 కోట్లు, సామాగ్రి, పాలనా పరమైన ఖర్చుల కింద రూ. 10,820.23 కోట్లు ఇవ్వాల్సివుంది. బకాయి మొత్తాల గురించి ఎప్పుడు ప్రశ్నించినా, రాష్ట్రాలు ఇంకా పద్దులు సమర్పించలేదని సాకులు చెబుతూ కేంద్ర ప్రభుత్వం ఈ విషయానికి సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి బదులుగా కేంద్రం చెల్లింపులను నిలుపు చేస్తోంది. దీనివల్ల గ్రామీణ కార్మికుల జీవనోపాధి దెబ్బతింటోంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొత్తం రాష్ట్రాలకు కేంద్రం చెల్లించాల్సిన బకాయిలు 26,097.23 కోట్లుగా వుంది. బిజెపి పాలిత 'డబుల్ ఇంజన్' రాష్ట్రాల్లో కూడా పెద్ద మొత్తాల్లోనే బకాయిలు పెండింగ్‌లో వున్నాయి. ఆ రాష్ట్రాలు కూడా ఇంకా పద్దులు అందచేయలేదనే వాదననే కేంద్ర ప్రభుత్వం చేస్తుందా లేదా అన్నదే ఇక్కడ కీలకమైన ప్రశ్న. ఇంత పెద్ద మొత్తాలను విడుదల చేయడంలో ఇలా జాప్యం జరగడం వల్ల ఉపాధి కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లింపులు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి ఫలితంగా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు ఆటంకం కలుగుతోంది. నిరుపేదలైన గ్రామీణ కూలీల వేతనాలను ఇలా నిలుపుచేయడమనేది పెద్ద సవాలుగా మారుతోంది. భారతదేశం ఆర్థిక అగ్రశక్తిగా ఆవిర్భవిస్తోం దని కేంద్ర ప్రభుత్వం ఒక పక్క గొప్పలు చెప్పుకుంటోంది. కానీ, మరోపక్క కోట్ల మంది పేద కూలీలకు జీవనాడిగా వున్న గ్రామీణ ఉపాధి హామీ పనులకు అవసరమైన నిధులను కూడా విడుదల చేయడంలో విఫలమవుతోంది. 'ఉపాధి' చట్టాన్ని దెబ్బ తీయాలనే ఇలా వేతనాల చెల్లింపులను ఉద్దేశ్యపూర్వకంగా మోడీ ప్రభుత్వం జాప్యం చేస్తోంది. మీడియా ఈ అంశంపై తీవ్రంగా దృష్టి సారించి, దీనికి ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపి సదాశివన్ కోరారు.

# సెలవు దినాల్లో కూడా ఇంటి పన్ను వసూళ్లు వేస్తున్న గుడ్లవల్లేరు



గుడ్లవల్లేరు (కృష్ణా) : ప్రభుత్వ ఆదేశాల మేరకు నూరు శాతం ఇంటి పన్ను వసూళ్లో భాగంగా సెలవు దినాల్లో కూడా ఆదివారం, సోమవారం వారం మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లో ఇంటి పన్ను వసూలు నిర్వహించినట్లు కార్యదర్శి ఏ జె ఎల్ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 70 శాతం ఇంటి పన్ను వస్తుంది చేసినట్లు తెలిపారు. ఉగాది,రంజాన్ పండుగలు సెలవు దినాలు అయినప్పటికీ నూరు శాతం ఇంటి, షాపు ల పన్నులు వసూళు చేయాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లింలకు వేముల రంజాన్ శుభాకాంక్షలు

### బిఆర్ఎస్ అన్ని మతాలను గౌరవిస్తుందని వెల్లడి
### హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకంపై ఆగ్రహం



నిజామాబాద్,మార్చి31 : ముస్లింలకు మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా బాబాపేటలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు మోయిజ్ ఇంట్లో విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభు÷-వంలో అన్ని మతాల పండగలను ప్రభుత్వం ఆదరించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో తెలంగాణ ఆగం అవుతోందన్నారు. వరిపంటలకు నీరు అందడం లేదన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి దుస్థితి లేదన్నారు. గ్రామాల్లో తాగునీటి కొరత తీవ్రంగా ఉందన్నారు. భూములుల అమ్మి ప్రభుత్వాన్ని నడిపే ప్రభుత్వంగా మారిందన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై జరిగిన పోలీసు లాఠీఛార్జిని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. యూనివర్సిటీలో పోలీసులను మోహరించి నిరసన తెలియజేసిన విద్యార్థినుల్ని లాఠీలతో కొట్టడం, పోలీసులు స్టేషన్‌కి ఈడ్చుకెళ్లడం.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు. కేంద్ర విద్యాసంస్థలకు చెందిన భూములను రాష్ట్ర ప్రభుత్వం తమ వ్యాపార ప్రయోజనాలకు వాడుకోవడమేంటని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును, రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని మండిపడ్డారు. విద్యాసంస్థల భూముల అమ్మకాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నారా అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే హింసించడమేనా మీ ప్రజాస్వామ్యం అని అడిగారు. జీవవైవిధ్యాన్ని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, కానీ భూములను అమ్మి కాంక్రీట్ జంగల్ సృష్టిస్తారా చెప్పాలని స్పష్టం చేశారు. 400 ఎకరాల భూమిలో ఉన్న వన్యప్రాణులను నాశనం చేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భూమిని అప్పగించాలనుకోవడం ఎంతవరకు న్యాయమేని ప్రశ్నించారు. భూముల వేలాన్ని నిలిపివేయడానికి పర్యావరణ, అటవీ శాఖలు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. యూనివర్సిటీ భూములను రక్షించేందుకు భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని పార్టీలకతీతంగా అందరూ ఏకం కావాలని ఆయన కోరారు. ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూములపై పునరాలోచించి, నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలోని పేద ప్రజలందరికి సన్నబియ్యం పంపిణీ

## ఎమ్మెల్యే జీ.ఎస్సా.ర్



జయశంకర్ భూపాలపల్లి, మార్చి 31: ఈరోజు సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలోని సింగరకొండ రమేష్ గుప్తకు చెందిన రేషన్ షాపు నెం.19 వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆహార భద్రత కార్డు ఉన్న లబ్దిదారులకు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయ ణరావు ప్రారంభించి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సంవత్సరం ఉగాది పండుగ చరిత్ర పుటల్లో లిఖించ దగ్గ రోజుగా నిల్వనున్నదని ,దేశంలోనే తొలిసారిగా పేద ప్రజల ఆహార భద్రతకు మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టిందని, దారిద్రరేఖకు దిగువనఉన్న పేదలతో పాటు మధ్య తరగతి ప్రజలకు ఆహార భద్రత కల్పించాలన్న కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ కలను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని అన్నారు. ఈ పథకం కింద రాష్ట్ర జనాభాలో సుమారు 80% ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం లబ్ది చేకూరుతుందని,రాష్ట్రంలోని పేద ప్రజల ఆహారభద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. దొడ్డు బియ్యం తినేందుకు ప్రజలు అనాసక్తత కనపరచడంతో పాటు దళారులకు అమ్ముకోవడం వలన పక్కదారి పడుతున్నాయని అన్నారు వీటన్నింటిని అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకానికి నిర్ణయం తీసుకుందని అన్నారు అర్హులందరికీ నూతన రేషన్ కార్డులుఅందజేస్తామన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం 32 మంది సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ. 10,63,500/-విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పరకాల ఆర్డీఓ,శాయంపేట ఎమ్మార్వో మండల ములోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పదవి చేపట్టిన గొప్ప విద్యావేత్త రాధాకృష్ణన్

## – ఎమ్మెల్యే విజయ రమణారావు



పెద్దపల్లి ప్రతినిధి : ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి పదవీ బాధ్యతలు చేపట్టిన గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర్ నగర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహన్ని ఎమ్మెల్యే విజయు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధా కృష్ణన్ దేశంలో అనేక యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్ గా పని చేసి స్వాతంత్ర్యం అనంతరం అనేక విద్యా సంస్కరణలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అయన పుట్టినరోజున దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నారని అలాంటి మహానుభావుని విగ్రహాన్ని పెద్దపల్లిలో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లిలో నివానం ఉంటున్న ఉపాధ్యాయులందరు ఐక్యంగా పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని చేయడం ఆహ్వానించదగిన విషయమని కితాబునిచ్చారు. అలాగే సామజిక సేవలో భాగంగా అయ్యప్ప చౌరస్తాలో పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ ఆధ్వర్యంలో మానస గంగోత్రి వాటర్ ప్లాంట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేగోళం సత్యనారాయణగౌడ్, మండల విద్యాధికారి సురేందర్ కుమార్, డిసిఈబి సెక్రటరీ హనుమంతు, మూల రాంరెడ్డి, చాట్ల ఆగయ్య, కార్యవర్గ సభ్యులు కేతిపెల్లి మహేందర్ రెడ్డి, తాండవరం రామస్వామి, కర్రె ప్రవీణ్, ఆలుగం కనకయ్య, కట్కూరి కిషన్ రెడ్డి, సంధి సంపత్ రెడ్డి, కర్నె రాజు, మెతుకు తిరుపతి, మునగంటి ఫణిందర్, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కిష్టపురంలో రెండు వర్గాల ఘర్షణ

హుజూర్ నగర్: సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం క్రిష్ట పురం గ్రామం లో అధికార పార్టీ కి చెందిన ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలు లో ఐదు బైకులు, ఇళ్లలో ఉన్నఫర్నిచర్ ధ్వంసం అయ్యాయి. ఐదుగురికి గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి కి తరలించారు. పోలీసులు గ్రామం లో పీకేటింగ్ నిర్వహించారు. ఆదివారం సీఎం సభకి కార్యకర్తలను తరలించే విషయంలో ఇద్దరు యువకుల మధ్య జరిగిన గొడవ పెరిగి పెద్దదై రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. పాత కక్షల కారణంమే గొడవకు దారి తీసినట్టు సమాచారం. ఈ ఘర్షణలు కూడా రెండు ముస్లిం వర్గముల మధ్య జరిగింది.

# ఉద్యమ కారులకు అవకాశం కల్పించని పెద్ది

నర్సంపేట మార్చి 31: 14 సవత్సరాలు మలిదశ ఉద్యమంలో 12 వందల మంది అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కాంట్రాక్టర్లు, తెలంగాణ ద్రోహులు, డబ్బున్నోళ్లను కేసిఆర్ కు కల్పించాడని,ఉద్యమ కారులకు ఏ నాడు కేసీఆర్ మొకం చూపించిన పాపానా పోలేదని ఉద్యమ కారులు విమర్శిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో దెబ్బలు పడి జైలుకు పోయినోళ్లు వాళ్లేనా అంటూ విమర్శిస్తున్నారు.